## తల్లాడ మండలంలో పేద విద్యార్థులను ఆదుకుంటాం..

బహుజన అధ్యక్షులు బాలకృష్ణ..





జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 2 నవంబర్ 2024

# పత్తి రైతులకు తప్పని తిప్పలు



**12 శాతం మించితే కొనుగోలు చేయని సిసిఐ**

**గత్యంతరం లేక తక్కువ దొరికే ప్రైవేటు వ్యాపారులకు విక్రయం**

**గిట్టుబాటు కావడం లేదు అంటున్న అన్నదాత**

**సీసీఐ కనికరం చూపట్లే**

**తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి**

**చామకూరి సునీల్ కుమార్ డిమాండ్**

**తిరుమలాయపాలెం, నవంబర్ 1, ప్రజా జ్యోతి :**

దగపడ్డ రైతన్న, పత్తి రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఆగస్టు సెప్టెంబర్ నెలలో కురిసిన వర్షాలకు పూత, కాత రాలి దిగుబడి తగ్గింది, కనీసం పత్తి పంటకు మంచి ధర ఉంటే పెట్టిన పెట్టుబడైన వస్తుందని ఆశించిన రైతులకు నిరాశ ఎదురయింది. మార్కెట్ యార్డ్ లో పత్తి తీసుకు వచ్చిన రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పట్లేదు ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ గా మారి రైతన్నల నోట్లో మట్టి కొడుతున్నారు.

**పెట్టిన పెట్టుబడి సైతం రావట్లేదని దీనస్థితిలో రైతులు**

పంట విక్రయించిన తర్వాత కనీసం పెట్టిన పెట్టుబడులు సైతం చేతికి రావడం లేదని రైతుల ఆందోళన చెందుతున్నారు తేమ కొర్రీలతో తమ పంటను ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోలు చేయకపోగా ప్రవేటు వ్యాపారాలు అడ్డగోలుగా దోచుకుంటున్నారు సీసీఐ అధికారులు సైతం తమపై కఠినంగా వ్యవహరిస్తున్నారు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలలో సరియైన మద్దతు ధర లేక పత్తి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని, పిండిప్రోలు గ్రామానికి చెందిన రైతులు చామకూరి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం పిండిప్రోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సిసిఐ మార్కెట్ ద్వారా అమ్ముకుం దామంటే తేమశాతం పేరుతో రైతులను దగా చేస్తున్న మిల్లర్లు ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో 12% తేమ వస్తేనే పత్తికి మద్దతు ధర ఇస్తామంటున్న మిల్లర్లు కానీ 12% రావాలంటే ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో రాదు కానీ మిల్లర్లు మాత్రం వ్యాపారస్తులుగానే త్యామశాతాన్ని పరిగణలో తీసుకొని పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు ఆ విధంగా అమ్ముకోవాలంటే ఒక క్వింటాకు వచ్చేసి 4000 వచ్చే పరిస్థితి లేదు - మిగతా3లో

## ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.... మట్టా.

### మత్స్యకారులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

**సత్తుపల్లి నవంబర్1 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల,మత ,బేదాభిప్రాయాలు లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశం తోటి సీఎం రేవంత్ రెడ్డి మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను ఏర్పాటు చేశారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ చేప పిల్లలను మండల పరిధిలోని బేతుపల్లి చెరువులో 1.30 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వము అని, ప్రతి నిరుపేద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందాలి అన్నారు. ఈ చేప పిల్లల్లో బొచ్చ, సిలావతి,గ్యాస్ కట్ వంటివి ఉన్నాయని వాటిని అభివృద్ధి చేసుకొని - మిగతా3లో



# తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కి వినతి...జర్నలిస్టులు.





సత్తుపల్లి నవంబర్1 ప్రజా జ్యోతి. : వేంసూర్ తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని, శుక్రవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు వినతి పత్రం అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ మట్టి తవ్వకాలపై అవకతవకలు జరిగాయని ఎం ఏ రాజును వివరణ అడిగేందుకు మీడియా మిత్రులు వెళ్ళగా, అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, దుర్భిశలాడి ,కేసులు పెడతామని బెదిరించి, కించపరిచిన విషయమై జర్నలిస్టులు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా దీక్ష చేస్తున్నా,ఎవరు పట్టించుకోకుండా,తాసిల్దార్ పై చర్యలు తీసుకోకుండా ఉన్నారని,ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మాకే ఇలా జరిగితే, సామాన్యుల జీవితం ఎలా ఉంటుంది అని తాసిల్దార్ పై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మీరు రావాలి తాసిల్దార్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఆమెకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.వి.రామారావు,బర్రె రామకృష్ణ,కందుల గురవయ్య,రామారావు, ఆనంద్,శ్రీకాంత్,శ్రీను, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం



## పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం

## హెూంగార్డు ఆఫీసర్ల ఆత్మీయ సమావేశంలో పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : పోలీసుశాఖలో విధులు నిర్వహించే హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో హెూంగార్డు ఆఫీసర్లశాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హెూంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామన్నారు.శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధినిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హెూంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హెూంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రిట్మెంట్ లో రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హెూంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఆనంతరం హెూంగార్డు ఆఫీసర్ల విశ్రాంతి కోసం నిర్మిస్తున్న బ్యారక్ ను సందర్శించి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డు ఆఫీసర్లు పోలీస్ కమిషనర్ కి విన్నతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఎస్బీ ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

---

# తల్లాడ మండలంలో పేద విద్యార్థులను ఆదుకుంటాం..





## బహుజన అధ్యక్షులు బాలకృష్ణ..

తల్లాడ, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి న్యూస్):ˇల్లాడ మండలంలోని మల్సూర్ తండా గ్రామంలో విద్యార్థులకు బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. బహుజన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిరుపేదలకు దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని, గిరిజన గ్రామం కావడంతో పేద విద్యార్థులు ఉంటారని అందువల్ల వీటిని పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, పాఠశాల హెచ్ఎం అనుపమ, ఉపాధ్యాయులు ప్రగతి, మాజీ ఉప సర్పంచ్ బాల, నాయకులు మాలోతు హుస్సేన్, బానోతు కృష్ణ, సేవా సమితి సభ్యులు బోనాసి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి ని అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(గుంటూరు)లో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హెూంగార్డు రహీమ్ కుమార్తె షేక్.ఆఫ్రిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్.ఆఫ్రిన్ హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, హనుమకొండ జెఏన్ స్టేడియంలో జరిగిన 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్. కరీంనగర్ ప్రాంతీయ హస్టల్ లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 200,400 మీటర్లలో ట్రీబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటి పతాకాలను సాధించారు.కార్యక్రమంలో అర్ ఐ సురేష్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా చర్యలు







జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మత్తు పదార్థాల అలవాటు పడిన పిల్లలకు కౌన్సెలింగ్

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మామిళ్ళగూడెం పాఠశాలలో ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తరగతి గదిలో విద్యార్థినులతో కలిసి కూర్చొని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని, ప్రతిరోజు ఒకరికొకరు కొంత సేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటే భాషను సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు. కలెక్టర్



విద్యార్థులతో మమేకమై ఆంగ్లంలో మాట్లాడించి, వారిని చైతన్య పరిచారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకొని, మాట్లాడే విధంగా యూ కెన్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని మన ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైతం ఆంగ్ల పదాలు సరిగ్గా ఉచ్చరించి మాట్లాడే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో 80 శాతం కంటే తక్కువ అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ చదివే బాలికలకు పీరియడ్స్ టైంలో పాఠశాలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బేస్ లైన్ పరీక్షను పక్కాగా నిర్వహించి క్రమపద్ధతిల విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా చూడాలని అన్నారు.పాఠశాలలో పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, నాణ్యమైన భోజనం, పాఠ్యాంశాల బోధన విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సాధారణంగా ఉపాధ్యాయులకు బాగా చదివే పిల్లలపై శ్రద్ధ ఉంటుందని, మన పాఠశాలల్లో తరగతి గదులలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

పాఠశాలలో బాలికల టాయిలెట్ల నిర్వహణ పై శ్రద్ధ వహించాలని, టాయిలెట్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచి చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు మందు, మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించామని, వారి తల్లి దండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పాఠశాలకు పిల్లల హాజరు తక్కువగా ఉందని, రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని, పిల్లలను మానిటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు బానిస పడిన పిల్లలకు వెంటనే కౌన్సెలింగ్ ఇవ్వాలని, ఇది సులువు కానప్పటికీ టీచర్లు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.మత్తుకు బానిసైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మన పిల్లలుగా భావించి ఓపికతో పిల్లలను బాగు చేయాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని, క్రీడలు, చదువులో వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడం, ప్లే గ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు. పాత డిఆర్డీవో కార్యాలయ భవనాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భవనాల సద్వినియోగం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎంఓ రవి, పాఠశాల హెచ్ఎం లక్ష్మీ, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి నవంబర్1 ప్రజా జ్యోతి. : రైతులకు అండగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని,అభివృద్ధి చెందాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ని రామనగరం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులకు బోనస్ ఇచ్చిన దాఖలాలు చరిత్రలో లేదని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నరకం ధాన్యానికి మద్దతుగా 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు. రైతులు దళారులను నమ్మి, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వారి చేతిలో పెట్టి మోసపోకుండా, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది అని, ఎట్టి పరిస్థితుల్లోనూ మోసపోవద్దని, ప్రభుత్వం మీ డబ్బులు నేరుగా మీ అకౌంట్లోకి జమ చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో



చిన్న నాగేశ్వరరావు,ఏపీఎం సుబ్బారావు,ఏవో శ్రీనివాస్ ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన) కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,ఒంటెద్దు సాయిలు,పూరేటి రామారావు, కమల్ పాషా, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,సీసీల, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు





**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు**

**పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధించిన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తున్నట్లు, గత 3 నెలలుగా తీసుకున్న చర్యల వివరాల నివేదికను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని విద్యా సంస్థలలో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యా సంస్థలో డ్రగ్స్ నిర్మూలన కోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యాంటి డ్రగ్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఫోక్సో కేసుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫోక్సో కేసుల ఫైలింగ్, వైద్యుల నివేదికల సేకరణ పక్కాగా జరగాలని అన్నారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారి కార్యక్రమ అమలుపై సర్కులర్ జారీ చేయాలని విద్యాశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే వారిని గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహాల నివారణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కెవిబి. రెడ్డి, స్కోప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్, జాగృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించండి...ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి నవంబర్ 1 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోకి వచ్చిన రోగులకు వైద్యం ఎలా అందుతుంది,ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా,అని వారితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఓపి ,అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేసి,వచ్చే రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని సూచించారు. హాస్పిటల్ కు ఏమైనా కావాలా, ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బంది చేయకుండా చూడాలని,వారిని అడగగా చుట్టు ప్రహరీ కావాలని కోరడంతో ప్రపోజుల్ పెట్టండి అని చెప్పినారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుళ్ళ నరసింహారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా, రఫీ, మట్టాచెన్నారావు మానుకోట ప్రసాద్,వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఈనెల 3న 20 వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన

**కుల,మత, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం.**

**పాత్రికేయుల సమావేశంలో టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి.**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :ప్రభుత్వ సంక్షేమ ఫలాలనుప్రజల వద్దకు చేర్చేందుకునిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని మరియు ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న(ఆదివారం)తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ ఆఫీసర్స్,ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షులుకాస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, ఇతర జె ఏ సి, భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్య%శీ%తో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానీతులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కుల,మత,రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వన సమరాధనకుఉద్యోగుల కుటుంబాలకువచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏ లలో,ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బాబురత్నాకర్, వై వెంకటేశ్వరరావు, ఎస్ విజయ్, పి నాగేశ్వరరావు, కె కృష్ణారావు, వెంకటపతి రాజు ఎం రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, చందాకాని రమణ యాదవ్ , ఆంజనేయులు, శ్రీధర్ సింగ్, జి ఉషారాణి, ఎస్ లలిత కుమారి, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, ఎర్రా రమేష్, పెద్ద పుల్లయ్య, కొప్పుల దిలీప్, రుక్మారావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, మట్టా శ్రీను,కోడి లింగయ్య, మధుసూదనరావు, రవిచంద్ర, బిక్కునాయక్, వెంకటేశ్వర్లు, వేణు, ఎస్ లలిత కుమారి, సుమమాలిని, ప్రమీల, వేణు, లలిత కుమారి, ఎస్ భవాని, పద్మ, అంజమ్మ, మన్మధరావు, ముఖీద్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ ఆర్డీవో ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఇటీవలి బదిలీల్లో ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తూ, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బదిలీపై వెళ్లిన జి. గణేష్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించి, జ్ఞాపిక ను అందజేశారు.ఎన్నికలు, వరదల సందర్భంగా సమర్థవంతంగా పనిచేసి, ఉత్తమ సేవలు అందించారని, ఖమ్మం ఆర్డీవోగా గణేష్ అందించిన సేవలను కలెక్టర్ కొనియాడారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు తదితరులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో కులగణనపై అవగాహన సదస్సు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఈ నెల ఆరో తేదీ నుండి రాష్ట్రంలో నిర్వహించనున్న కులగణనపై నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఉదయం 11.00 గంటలకు అవగాహన సదస్సు,సమీక్షసమావేశం నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన.. ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆదేశానుసారం టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కుల గణనపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉందనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతే కాకుండా నేడు జరిగే సదస్సులో పార్టీలకతీతంగా మేధావులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్ని కుల సంఘాల నాయకులు, మేధావి వర్గాల నాయకులు పాల్గొని తగు సలహాలు సూచనలు ఇవ్వగలరని కోరారు. కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# గిరిజన సమ్మేళనంను జయప్రదం చేయండి.

### అజ్మీర సూపర్ నాయక్.

కారేపల్లి , నవంబర్ 1, ప్రజా జ్యోతి: తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సింగరేణి మండల గిరిజన సంఘం అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోతు బాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పైన స్పందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాలను ప్రతిష్టంగా అమలు చేసి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనానికి ప్రతి ఒక్కరు హాజరై



విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ కిషన్ నాయక్, భూక్యా పవన్ నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కరేపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు.

కారేపల్లి, నవంబర్ 1, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో కాంగ్రెస్ పార్టీలకారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూదేశం కోసం పోరాడిన వీర వనిత, సంక్షోభాలను ఎదుర్కొన్న ఉక్కు మహిళ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశ అభివృద్ధిలో మాజీ ప్రధాని ఇందిరాగాంధి పాత్ర ఎప్పటికీ దేశ ప్రజలు మరిచిపోలేనిది అని అన్నారు. గరీబి హటావో నినాదంతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాజ్యాభరణాల రద్దు బ్యాంకుల విలీనం ఇలాంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత మాజీ ప్రధాని కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల , జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, , మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేదరి టోనీ, మండల




నాయకులు ఆదేర్ల రాములు, మైనారిటీ నాయకులు ఎండి హనీఫ్, ఎస్.కె షంషుద్దీన్, మజీద్ పాష, ఎస్కే షఫీ, కేసగాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి డీఏ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఐడి కార్డు లను పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి.




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం సేఫ్టీ ప్రొటెక్షన్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐడి కార్డు ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా డ్రైవర్లకు ఐడి కార్డు లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు గుర్తింపు కార్డు తో పాటుగా లైసెన్స్,జీవిత భీమా ఎంతో అవసరమని చెప్పారు.డ్రైవర్లకు వైద్యం నిమిత్తం ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో తగ్గింపుతో డ్రైవర్లకు వైద్య సేవలు అందించేందుకు హెల్త్ కార్డు లు పంపిణీ చేయనున్నట్లు




చెప్పారు.కారు డ్రైవర్లకు అడ్డా ఏర్పాటుకు కృషి చేయాలని అసోసియేషన్ తరపున కోరారు.వాహనాల ట్యాక్స్ మినహాయింపు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెల్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని దయాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ పి డీఏ ఫౌండర్స్ పి.నాగేశ్వరరావు, కె.బాబు,పి. కిషన్ రావు,జి.శరత్,షేక్.నాగుల్ మీరా,కె.ఉపేంద్ర,ఎం.డి.నవీద్ ఖాన్,షేక్.యూసుబ్ మియా,పి.అశోక్ కుమార్,ఎన్.విజయ్,జె.కార్తీక్,పాల్గొన్నారు.

# ఇండియన్ ఫసిఫిర్ స్పోర్ట్స్ కు మిస్టు విద్యార్థి ఎంపిక.



సత్తుపల్లి నవంబర్1 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలకు చెందిన బి ఫార్మసీ ఫైనల్ చదువుతున్న విద్యార్థి వడ్డే బోయిన యశ్వంత్ కుమార్ ఇండియన్ ఫసిఫిర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 7వ ఐపిఎస్ఎఫ్ నేషనల్ ఫెడరేషన్ కప్ కు తెలంగాణ ప్రభుత్వం తరపున నాయకత్వం వహించినాడు. గత నెల 25,26 తారీకుల్లో ఉత్తర ప్రదేశ్ లో జరిగిన క్రికెట్ టీం లో ద్వితీయ స్థానం చేజిక్కించుకున్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థినిని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు,చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె కుమార్ రాజా,ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్,ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ వి రామచంద్రరావు, సిఎస్సి విభాగ అధిపతి పీమారేశ్వరరావు వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

# మాదారం మాజీ ఎంపీటీసీ, గ్రామపంచాయతీ సహకారంతో రహదారి మరమ్మతులు.

కారేపల్లి, నవంబర్ 1, సింగరేణి మండల పరిధిలోని రొట్ట మాకు రేవు మాదారం గ్రామాల మధ్య గల బీటీ రహదారి మార్గంకు ఇరువైపులా చెట్లు పెరిగి విపరీతంగా అలుముకుని ప్రయాణించటానికి వీలు లేని దుస్థితి నెలకొంది, ద్విచక్ర వాహన దారులు తరచుగా ప్రమాదాలకు గురికావలసి వస్తుంది. ఇటీవల ఈ రహదారి మార్గంలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే, రహదారి పరిస్థితిని తెలుసుకున్న మాదారం మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సహకారంతో రహదారి మార్గాన్ని లెవెల్ ట్రాక్టర్ ద్వారా శుభ్రం చేశారు. రహదారికి ఇరువైపులా చెత్తాచెదారం తొలగించడంతోపాటు మూల మలుపుల వద్ద భూమిని లెవెల్ చేశారు దీంతో గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు కొంత ఉపశమనం కలిగింది. వాహనదారుల ఇబ్బందులను గమనించిన మాజీ ఎంపీటీసీ రూప నాగేశ్వరరావుకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు అయితే రహదారి మార్గాన్ని శుభ్రం చేసే క్రమంలో వడ్డే వెంకన్న ,గుర్రం




నరసింహారావు, తన్నీరు శేఖర్, రాయల రామారావు, తాళ్లూరి రాంబాబు, కావేటి నాగేశ్వరరావు పర్యవేక్షణలో పనులు నిర్వహించారు.

# దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి నవంబర్1 ప్రజా జ్యోతి .: నియోజకవర్గం లోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో దీపావళి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ వారి స్వగృహం నందు మతాబులు కాల్చి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలో పిల్లలు,పెద్దలు,మహిళలకు ఎంతో ప్రీతికరమైన పండుగ కావడంతో ఆకర్షణీయంగా గృహాలను తీర్చిదిద్దారు. వేకువ జామునే లెచి మంగళ హారతులు నిర్వహించి, తలంటు స్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలను ధరించి,గృహాలను మామిడి తోరణాలు, పువ్వులు, దీపపు ప్రమిదలు,విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉదయం నుండి



ఉపవాసం ఉండి కేదారేశ్వర స్వామి వ్రతాన్ని నిర్వహించారు. కేదారేశ్వర స్వామి వ్రతాన్ని దీపావళి నోములని అంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటున్నారు. మన సంస్కృతి,సాంప్రదాయాలను నేటి తరం పిల్లలు ఆచరించడానికి ఇలాంటి పండుగలు ఎంతో ఉపయోగపడతాయి.కాకర్లపల్లి రోడ్డు లోని వెంకటేశ్వర రెసిడెన్షియల్ బహులాంతస్తుల భవనంలో దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి.మహిళలు అమ్మవారికి లక్ష్మీ పూజను, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అందరూ కలిసి పోయి చిన్న పెద్ద తేడా లేకుండా కాకర వత్తులు,చిచ్చుబుడ్లు, భూచక్రాలు,విష్ణు చక్రాలు, మతాబులు,వెన్నెల మడుగులు పలు రకాల బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు ఉమామహేశ్వరరావు, సంధ్యారాణి,పూరేటి శ్రీనివాసరావు,రాజ్యలక్ష్మి, సింగు రాజేష్, శ్రావణి దంపతులతో పాటు బండారు సాయి శ్రీ రామ్,తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి.



ప్రిన్సిపాల్ ఎం. శైలజ.

కారేపల్లి , నవంబర్ 1,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వైరా తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉపాధ్యాయ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శైలజ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో తెలుగు పోస్టు గ్రా డ్యుయేట్ టీచర్ స్థానం ఖాళీగా ఉందని ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు సంబంధిత సబ్జెక్టులో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, పీజీ, బీఈడీ, చదివి 55 శాతం ఉత్తీర్ణత, మూడు సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నవంబర్ 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కారేపల్లిలోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో సంబంధిత ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలు తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి, భవనాన్ని అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సందర్శించి, భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.భవనంలోని ప్రతి అంతస్తు కలియ తిరిగి పూర్తయిన పనులు, మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ సామర్థ్యం, పనులన్ని ఎప్పటిలోగా పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన ప్రవేశం రెండు వైపులా వుండేలా చర్యలు తీసుకోవాలని, భవనం పైన చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకునేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. మొదటి, రెండు అంతస్తులో చిన్న చిన్న పనులు వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అరుణోదయ స్కూల్ విద్యార్థి



పెనుబల్లి, నవంబర్01, ప్రజా జ్యోతి: పెనుబల్లి మండలం లో అగ్రగామి విద్యాసంస్థలలో ఒకటైన అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థి భూక్యా రిషిరామ్ నాయక్ (తండ్రి నాగప్రసాద్) రాష్ట్రస్థాయిలో జరగబోయే ఎస్.జి.ఎఫ్.ఐ కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కరాటే పోటీలలో రిషిరామ్ నాయక్ ప్రథమ స్థానంలో నిలిచాడు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఫునాకోషి షోటాఖన్ ఖాన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 ఎస్.జి.ఎఫ్.ఐ కరాటే పోటీలకు అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం పట్ల స్కూల్ కరస్పాండెంట్లు బి శంకర్, వి శ్రీను లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ వివివి ప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ బాలకృష్ణ తదితరులు అభినందించారు.

# సింగరేణి మండలంలో ఘనంగా దీపావళి వేడుకలు.



పండుగ పురస్కరించుకొని లక్ష్మీ పూజలు.

కారేపల్లి, నవంబరు 1, ప్రజా జ్యోతి: సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలను, ఇళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇళ్ళ గుమ్మాలకు రంగురంగుల బంతిపూలతో తోరణాలతో రూపుదిద్దారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రత్యేకంగా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేశారు. కారేపల్లి మార్వాడి సంఘం నాయకులు శివాలయంలో సురేందర్ మనియార్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తేదీలలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు చేస్తామని అన్నారు . శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం,అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులు ఇవ్వనున్నట్లు ఆమె వివరించారు. తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ, కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్ పుణ్యక్షేత్రాల దర్శనానికి నవంబర్13 రాత్రి బస్సులు బయలుదేరి 16వ తేదీ ఉదయం సత్తుపల్లి కి చేరుకుంటాయని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఇంటింటి సర్వే సన్నద్ధతపై నియోజకవర్గ బాధ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆవాస నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. డాటా నమోదుకు ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రక్రియలో తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ అధికారులు అన్ని స్థాయిల్లో సూపర్ చెక్ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, డిప్యూటీ జెడ్పి సిఇఒ నాగలక్ష్మి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య శాఖ అధికారి సోమశేఖరశర్మ, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి...

**సిపిఐ ఎం పెనుబల్లి మండల కార్యదర్శి: గాయం తిరుపతి రావు**




పెనుబల్లి, నవంబర్01, ప్రజాజ్యోతి: రాజకీయాల కతీతంగా అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిపిఐ ఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో సొంత స్థలాలలో గృహాలు మంజూరైన లబ్ధిదారులకు కొత్తగా అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత స్థలాలు ఉన్న పేద కుటుంబాలకు గత ప్రభుత్వ హాయంలో ఇంటి నిర్మాణ జీవో విడుదల చేసిన క్రమంలో అప్పటి కలెక్టర్ ప్రభుత్వ ఉత్తరాలను అనుసరించి ఇండ్ల నిర్మాణాల కోసం మూడు లక్షల మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు కలెక్టర్ అందించారన్నారు. ఆ ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించారని, చాలావరకు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి జీవోను రద్దు చేయడంలో లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గతంలో ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న గృహ లబ్ధిదారులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మార్కెటింగ్ శాఖ వాట్సాప్ నెంబర్ ద్వారా పత్తి వివరాలు .జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు మార్కెటింగ్ శాఖ ద్వారా వాట్సాప్ నెంబర్ 8897281111 ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా క్రాప్ బుకింగ్ లో ఉన్న దేటాను,అమ్మకం విస్తీర్ణం, పత్తి సాగు అర్హత, తక్ పట్టి వివరాలు, సి.సి.ఐ. సెంటర్ నందు వేచి యుండు సమయం, కొనుగోలు వివరాలు మొదలుగునవి తమ ఇంటి వద్ద నుండే తెలుసుకోవచ్చని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఖమ్మం, మధిర, నేలకొండపల్లి, వైరా, మద్దులపల్లి మార్కెట్ పరిధిలో 9 జిన్నింగ్ మిల్లులలో సి.సి.ఐ. ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ పత్తిని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా అక్టోబర్ నెల ఆఖరు వరకు 173.94 మెట్రిక్ టన్నుల పత్తిని 85 మంది రైతుల నుండి సీసీఐ కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు కనీస మద్దతు ధర పొందాలంటే పత్తి తేమ శాతం 8 నుండి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకోవాలని, పత్తిలో నీరు చల్లుకొని సీసీఐ కేంద్రాలకు తీసుకొని రాకూడదని, విడిగా, లూజుగా తీసుకు రావాలని, దీని వలన పత్తి నాణ్యత పెరుగుతుందని, బస్తాల యొక్క ఎగుమతి, దిగుమతి అయ్యే ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అయి తొందరగా అమ్మకాలు పూర్తి అవుతాయని తెలిపారు. అలాగే రైతులు అందరూ ఒకేసారి కాకుండా దశలవారీగా పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పూర్తిగా ఆరిన పత్తిని అమ్మకానికి తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకుని వచ్చే సందర్భంలో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబరును తప్పక వెంట తీసుకొని రావాలని ఎం.ఏ. అలీం ఆ ప్రకటనలో కోరారు.

# ఆంధ్రా నుంచి ధాన్యం రాకుండా చూడండి...ఎంఎల్ఏ మట్టా.

## రు..500 బోనస్ తెలంగాణ రైతులకే అందాలి.

సత్తుపల్లి నవంబర్ 1 ప్రజా జ్యోతి. : పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతన జిల్లా పౌరసరఫరాల అధికారులు అయిన సత్తుపల్లి,మధిర,ఖమ్మం డీటీలతో శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా సహించేది లేదని, గన్ని బ్యాగ్స్ కొరత ఉందని వెంటనే కొరత లేకుండా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చేది తెలంగాణ రైతులు కోసమే అని, సంక్షేమ పథకాలు తెలంగాణ వారికే చెందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆంధ్ర నుంచి ధాన్యం తెలంగాణ రావద్దు అని, సరిహద్దు చెక్ పోస్టులలో భద్రత పెంచాలని, మన దగ్గర పండే ధాన్యం ఎంత,మనం కొనేది కూడా అంతే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవక తవకలు జరగకుండా చూడాలన్నారు. రైతులు నుండి కొనే దాన్యంలో తరుగు లేకుండా చూడాలని, రైతుకి ఇబ్బంది



కలగాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,పల్లె రామకృష్ణ లు ఉన్నారు.

## అన్నవరం,పంచారామాలకు ప్రత్యేక బస్సులు... ఆర్టీసీ డి.యం.



సత్తుపల్లి నవంబర్1 ప్రజా జ్యోతి.: కార్తీకమాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నవరం కు నవంబర్ 3,10,14,17,24 తేదీలలో 64099 సర్వీస్ నెంబర్ తో , డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపినారు. సత్తుపల్లి నుండి అన్నవరం నకు చార్జి 530 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం క్షేత్రాలకు నవంబర్ 3,10,17,24 తేదీలలో 64097 సర్వీస్ నంబర్ తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, సత్తుపల్లి నుండి చార్జీ 1500 రూపాయలు ఉంటుందన్నారు. అన్నవరం, పంచారామాల బస్సులకు ఆన్లైన్ రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించినట్లు ఆమె తెలిపారు. 30-40 మంది భక్తులు ఉన్నట్లయితే వారు అడిగిన

## షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





పెనుబల్లి, నవంబర్ 01, ప్రజాజ్యోతి: సత్తుపల్లి పట్టణం ద్వారకాపురి కాలనీ రోడ్ నెంబర్ 07 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెనుబల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు 17 మందికి సుమారు 17,01,972 రూపాయిల గల చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసి లను అందజేశాం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో నిరుపేదలను ఆదుకుంటామని అన్నారు. నా నియోజకవర్గంలో ఎవరు కూడా, ఎక్కడ కూడా అధైర్యపడవద్దు అని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల రెవెన్యూ అధికారి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ చౌదరి, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సీసీటీవీ ఫుటేజ్ ద్వారా ఒక్క రోజులోనే సెల్ ఫోన్స్ రికవరీ

### పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించిన - బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి కోవూరి సత్యనారాయణ గౌడ్.

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సీసీటీవీ ఫుటేజ్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్న సిఐ మహేష్ గౌడ్ మరియు పోలీస్ సిబ్బందిని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను అనునిత్యం కమ్యూనికేషన్ జరిపే మూడు మొబైల్ ఫోన్లు కార్లో వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోవడం జరిగింది, ఇట్టి విషయంలో స్థానిక పోలీస్ కార్యాలయమును ఆశ్రయించగా సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ గారి సూచనల మేరకు సీసీటీవీ ఫుటేజ్ ఇంచార్జ్ హోంగార్డ్ వీరేశం మరియు కానిస్టేబుల్ వెంకన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అతి తక్కువ సమయంలో పోలీస్ ఇన్వెస్టిగేషన్ చేస్తూ ధైర్యాన్ని ఇచ్చారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం




పెనుబల్లి, నవంబర్ 1, ప్రజాజ్యోతి: పెనుబల్లి మండలం వంగ ముత్యాల బంజర్ గ్రామంలో ఈరోజు ఉదయం 10 గంటలకు తొలి తెలుగు బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ మరియు ప్రముఖ సినీ నటులు గౌడ ముద్దుబిడ్డ తల్వార్ సుమన్ గౌడ్ లు హాజరుకానున్నారు. కావున మండల పరిధిలోని గౌడ సోదరుడు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వంగా ముత్యాల బంజర్ గ్రామ కమిటీ సభ్యులు కోరారు.

## ఇంటింటి సర్వే తప్పిదాలు లేకుండా పక్కా ప్రణాళికలతో నిర్వహించాలి మున్సిపల్ కమిషనర్





### సమగ్ర ఇంటి కుటుంబ సర్వే గురించి ఆర్టీసీకి మరియు ఆశ వర్కర్స్ కి శిక్షణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల వివరాల కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ గారు మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగినది ఈ సందర్భంగా డీపీఆర్సి భవనంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆర్ ఓ, ఆర్ ఐ లతో ఆర్ పి ల కి ఆశ వర్కర్స్ కి ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి వారికి సర్వే ఎలా నిర్వహించాలి ఎలాంటి ప్రణాళికలు నిర్వహించి ఏ ఒక్క గృహం సైతం తప్పిపోకుండా పక్కా ప్రణాళికలతో పరిశీలించి హౌస్ లిస్ట్ ఏర్పాటు చేసుకొని ఎలాంటి గందరగోళం లేకుండా జాగ్రత్తలు తీసుకొని సర్వే పూర్తి చేయాలని ఆర్ ఓ ,ఆర్ ఐ ల మున్సిపల్ అధికారుల కోఆర్డినేట్ చేసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్ఓ, ఆర్ ఐ లు, ఆర్ పి లు , మెప్మా అధికారులు , ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## పత్తి రైతులకు తప్పని తిప్పలు

-మొదటిపేజీ తరువాయి



మరి రైతు కు ఏ విధమైన గిట్టుబాటు ధర వస్తుంది ఎక్కడ అమ్ముకుంటే గిట్టుబాటు ధర వస్తుంది? రైతులు అయోమయంలో పడిపోయిన పరిస్థితి ఒక తిరుమలాయపాలెం మండలం అనే కాదు ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి ఇప్పుడున్న పత్తిని అమ్మాలంటే తేమ శాతం 18 నుంచి 22 శాతం వరకు వస్తుంది. ఆ 22 శాతం వస్తే రైతుకు 4500 నుంచి 5000 మాత్రమే వస్తుంది ఆ నాలుగున్నర 5000 రైతుకు ఇంటికి తీసుకొచ్చి కూలీలకు ఇవ్వటం తప్ప తనకు మిగిలేదేం లేదని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరియైన మద్దతు ధరను అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు పత్తిని మొదటి నుంచి విత్తన దశ నుంచి విత్తనాలు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతు మోసపోయినాడు వర్షాభావన పరిస్థితుల వల్ల బతికున్న చేలు కూడా ఇప్పుడు ఒక పంటకే పరిమితమై చేలు ఎండిపోవడం జరిగింది వచ్చిన పంటను అమ్ముకుందామంటే కూడా సరైన గిట్టుబాటు ధర లేక అమ్మే పరిస్థితి లేక రైతు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు ప్రభుత్వం వారు స్పందించి రైతుకు సరైన మద్దతు ద్వారా పత్తిని కొనుగోలు చేసి అమ్మకాలు కొనుగోలు నిర్వహించాలని రైతులు కోరుకుంటున్నారు. ఈ సమావేశంలో పిండిప్రోలు రైతులు గంధసిరి ఉపేందర్, నాగేశ్వరరావు, సొంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.... మట్టా.

-మొదటిపేజీ తరువాయి

మత్స్యకారులు అందరూ అభివృద్ధి పదంలో ఉండాలన్నారు. అనంతరం ప్రతి చేపల చెరువుకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని,గతంలో వరదల కారణంగా కోట్లు విలువచేసే చేపలు బయటకు పోయినాయి అని వివరించారు. దీనివలన ఎంతో నష్టం వాటిల్లిందని,బేతుపల్లి చెరువుకు, మత్స్యకారులకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేపించాలని ఎఫ్ డి ఓ శివప్రసాద్ కు తెలిపినారు.

చిట్టి నాయన రియల్ శ్రీమంతుడు....ఎంఎల్ఏ మట్టా.

గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) రియల్ శ్రీమంతుడని ఆమె కొనియాడారు. ఎంత చెప్పినా వారి సేవలు ఇంకా మిగిలిపోయి ఉంటాయని, అలాంటి వ్యక్తులు నా నియోజకవర్గంలో ఉండటం, ప్రజలు చేసుకున్న,నా అదృష్టము అన్నారు. ఉచితంగా బస్ షెల్టర్, చెరువు గట్టు,దేవాలయాలు నిర్మించడం,విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడం, గ్రామంలో ఎవరికి ఇబ్బంది ఉన్నా వారి కుమారుడు దాసరి మధుమోహన్ రెడ్డి కూడా మంచి సహాయకుడిగా ఉంటున్నాడని,వారి సేవల అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా, రఫీ,గొల్లమారి రామ్మోహన్ రెడ్డి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఊకే కన్నారావు, ఉపాధ్యక్షుడు కొండా జయరాజు,కార్యదర్శి పొదిలి మారేశ్వరరావు, కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,రమేష్,బొందల రాంబాబు,పొదిలి శ్రీను, కంచర్ల రమేష్ పువాళ్ళ ఉమా, ఒంటెద్దు సాయిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ మోమోస్ తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్ :** ఫుడ్ సెఫ్టీ అధికారులు ఎంత తనిఖీలు చేసినా? జనాల్ని ఎంత ఎవేర్ నెస్ చేసిన అదే తీరు. ఫైవ్స్టార్ హోటల్స్ నుంచి బస్తీల్లో ఫుడ్ స్టాల్స్ వరకు అదే నిర్లక్ష్యం. కల్తీ ఫుడ్ తో జనం ప్రాణాలతో చేలగాటం ఆడుతున్నారు. తాజాగా హైదరాబాద్ లో జరిగిన ఘటన చోటు చేసుకుంది. వారం వారం జరిగే మార్కెట్ లో ఓ మోమోస్ కౌంటర్ ఏర్పాటు చేశారు. దీంతో అట్రాక్ట్ అయిన కొందరు.. సరదాగా మోమోస్ తిన్నారు. ఇంకేముంది మోమోస్ తిన్న పాపానికి హాస్పిటల్ పాలయ్యా రు. హైదరాబాద్ బంజారాహిల్స్ నంది నగర్లో చోటు చేసుకుంది ఈ ఘటన. స్ట్రీట్ ఫుడ్ తిని పలువురు అస్వస్థతకు గురయ్యారు. మోమోస్ తిని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. ఇక అదే స్టాల్ లో మోమోస్ తిన్న మరికొందరు అస్వస్థతతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వెంటనే అప్రమత్తమైన బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు ఖాకీలు.మోమోస్ వివాదంలో బంజారాహిల్స్ పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. మోమోస్ తిని రీసెంట్గా ఓ మహిళ మృతి చెందింది. కల్తీ మోమోస్ తినడం వలనే చనిపోయిందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. చింతల్ బస్తీలో మోమోస్ తయారు చేసి బీహార్కు చెందిన ఆరుగురు యువకులు సిటీలోని వీక్లీ మార్కెట్స్కి సరఫరా చేస్తున్నట్టు




గుర్తించారు. ఆ ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మోమోస్ తిని ఓ మహిళన చనిపోగా.. 50 మందికి పైగా అస్వస్థతకు గురైయ్యారు. దీంతో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అలర్ట్ అయ్యారు. ఈఘటనతో ప్రభుత్వం మోమోస్ అమ్మకాలను నిషేధించింది.ఇప్పటికే కల్తీ ఆహార పదార్థాలు, పానీయాల దందాను అరికట్టడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు నడుం బిగించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల తయారీ సంస్థలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస దాడులు జరుపుతున్నారు. ఈ దాడుల్లో అధికారులు అవాక్కయ్యే ఘటనలు వెలుగు చూస్తున్నాయి. కుళ్లిపోయిన నిలువ ఉంచిన మాంసం, కాలం చెల్లిన పాలు, పెరుగు, ఐస్ క్రీం ఒక్కటేమిటి.. అసలు ప్రజారోగ్యం గురించి పట్టింపే లేని హోటల్ యాజమాన్యాల నిజ స్వరూపం బయట పడుతోంది. అయితే హోటళ్ల నిజస్వరూపం చూసి జనం ఇప్పటికే వణుకుతున్నారు. దీంతో వీధి బండ్లపైనా కూడా ఇదే తరహా ఘటనలు జరుగుతుండటం జనాల్లో వణుకు పుట్టిస్తోంది.

పెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్స్ మొదలు స్ట్రీట్ ఫుడ్ వరకు అన్నీ కంపుమయమే. బయటికి అందంగా ..శుభ్రంగా ఉండే హోటల్లో.. కిచెన్ పరిసరాలు మాత్రం కంపుకొట్టేలా ఉంటున్నాయని కస్టమర్లు చెబుతున్నారు. ఇదేదో ఆరోపణలు కాదు.. స్వయంగా అధికారులు ఇస్తున్న నోటీసులే దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. ఇక వీధిలో నడిపే కొన్ని ఫుడ్ స్ట్రాల్స్ అపరిశుభ్రత గురించి అయితే మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. కాబట్టి హ్యాపీగా ఏ వీకెండ్లోనో.. ఫ్యామిలీతో రెస్టారెంట్స్కి వెళ్లి ఎంజాయ్ చేద్దాం.. అనుకునే వారు కాస్త చూసుకుని తినాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బీ కేర్ ఫుల్ పీపుల్..